ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 313 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 21 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి

## సీఎం రేవంత్ రెడ్డి



**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి**

**ఏఐ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్య**

**హైదరాబాద్‌లో ఏఐ రంగంలో పెట్టుబడి పెట్టాలని పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)

కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఆర్టిఫిషియల్(కృత్రిమ మేధ) ఇంటెలిజెన్స్ మంత్రిత్వ శాఖ అవసరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలు పర్యవేక్షించేందుకు జాతీయ ఏఐ వార్ రూమ్ ఉండాలని ప్రతిపాదించిన సీఎం కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లోనే నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సీఎం అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే ఏఐ స్టార్టప్ విలేజ్ ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

ప్రపంచమంతటినీ ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత తదితర ..మిగతా 2లో




## ఏఐ ఫలాలను ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరవేద్దాం

**భారత్, అమెరికా టెక్ భాగస్వామ్యం కీలకం : సుందర్ పిచాయ్**

**సముద్ర గర్భ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం**

**రూ.1.36 లక్షల కోట్లతో వైజాగ్‌లో ఫుల్ స్టాక్ ఏఐ హబ్**

**గూగుల్ ఫీచర్ల వినియోగం భారత్‌లోనే ఎక్కువ**

**ఏఐ సమ్మిట్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కీలక ప్రకటనలు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)

'ఇది వేగవంతమైన పురోగతి, కొత్త ఆవిష్కరణల యుగం'అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. అయితే వీటితో అత్యుత్తమ ఫలితాలే వస్తాయని కచ్చితంగా చెప్పలేమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాంటి కొత్త ఆవిష్కరణలతో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ ఫలాలు ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు.

అమెరికా సారథ్యంలోని టెక్ కూటమి 'పాక్స్ సిలికా'లో భారత్ చేరికపై ఢిల్లీలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికాల మధ్య టెక్ భాగస్వామ్యం అత్యంత కీలకమైందన్నారు. 'పాక్స్ సిలికా' కూటమిలోకి ..మిగతా 2లో



## జీవన్ రెడ్డికి అస్వస్థత


నిమ్స్‌కు తరలింపు 2

## ఎన్నికల ముందు రాసిచ్చిన బాండ్ పేపర్ల గతేమయ్యింది

**అధికారంలోకి వచ్చి 800 రోజులైనా దిక్కులేదు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

సిద్దిపేట, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ..మిగతా 2లో



## ట్రంప్ నిర్ణయాలపై ఇండో అమెరికన్లలో తీవ్ర అసంతృప్తి

వాషింగ్టన్, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై ఇండో-అమెరికన్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు మింగుడు పడడం లేదు. ఇప్పటికే అమెరికాలో ఆ దేశస్తులు రోడ్డెకకి నిరసనలు తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ..మిగతా 2లో


## ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

**ప్రభుత్వం పరిశీలిస్తోందన్న మంత్రి జూపల్లి**



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)

స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ ..మిగతా 2లో



## రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు

10 కోట్లు డిమాండ్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్ 2

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఈసీకి జ్యుడీషియల్ అధికారుల సాయం

**ఈ మేరకు కోల్‌కతా హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచన**

**ఫిబ్రవరి 28వ తేదీ నాటికి ఓటరు జాబితా**

**ముసాయిదాను ప్రచురించేందుకు అనుమతి**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)

ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను ..మిగతా 2లో

## బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**భారత పౌరులకు వీసా సర్వీసుల పునరుద్ధరణ**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)

ఇండియాతో సంబంధాల పునరుద్ధరణ దిశగా తారిఖ్ రెహ్మాన్ సారథ్యంలోని బంగ్లాదేశ్ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. భారతీయ పౌరులకు వీసా సర్వీసులను ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ శుక్రవారంనాడు పునరుద్ధరించింది. దీంతో రెండు నెలలుగా నిలిచిపోయిన వీసా సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. బీఎన్‌పీ నేత తారిఖ్ రెహ్మాన్ బంగ్లాదేశ్ ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల తర్వాత ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. బంగ్లాదేశ్‌లోని అన్ని వీసా సర్వీసులను త్వరలోనే ..మిగతా 2లో



# జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో ప్రసంగించిన సీఎం మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో గుర్తుచేశారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని ఇది మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని సీఎం అభివర్ణించారు.

ఏఐ రోడ్‌మ్యాప్ అవసరం : మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని అన్నారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం చెప్పారు. పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్ ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలన్నారు. దేశానికి తక్షణ జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. సెమీకండక్టర్ చిప్ తయారీ, జీపీయూ సామర్థ్యాలు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, అప్లికేషన్ల అభివృద్ధిలో భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు.



ఏఐ వార్‌రూమ్ ఏర్పాటు చేయాలి : ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్రంఉ రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లోనే ఆ వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై తలెత్తుతున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చునన్నారు. అయితే సరైన రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. మేం సిద్ధం : యువతను ఏఐ-ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే ఏఐ స్టార్టప్ విలేజ్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని కోరారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ఆయన కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం స్పష్టం చేశారు

"ఏఐ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. గ్రీన్ ఎనర్జీ, డేటా స్టోరేజ్, అప్లికేషన్స్‌లో మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉంది. కేంద్ర రాష్ట్రాల్లో ఏఐ అభివృద్ధిని పర్యవేక్షించేందుకు వార్‌రూంను ఏర్పాటు చేయాలి. ఆ రంగంలో మరింత వృద్ధిని సాధించేందుకు వార్‌రూం ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌లో ఏఐ వార్ రూం ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఏఐ రంగంలో అగ్రగామిగా ఉండేందుకు జీపీయూ, చిప్స్‌ల తయారీ యూనిట్లను ఏర్పాటు చేయాలి. జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి."
- రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి "- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

## బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)**

పునరుద్ధరిస్తున్నట్లు సీనియర్ ఇండియన్ కాన్సులర్ అధికారి న్యూఢిల్లీలో గురువారంనాడు ప్రకటించారు. ఈ క్రమంలో భారతీయ పౌరులకు వీసా సర్వీసులను ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ శుక్రవారంనాడు పునరుద్ధరించింది. కొద్దికాలం క్రితం భారత వ్యతిరేక యువనేత షరీఫ్ ఒస్మాన్ హదీ హత్యకు గురికావడం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. హదీ హత్యానంతరం హిందూ మైనారిటీలపై దాడులు, హత్యాకాండలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. గత డిసెంబర్ నుంచి భారత్-బంగ్లా మధ్య వీసా సర్వీసులు నిలిచిపోయాయి. అయితే యూనస్ తాత్కాలిక ప్రభుత్వం తప్పుకోవడం, ప్రజాస్వామ్యబద్ధంగా తారిఖ్ రెహ్మాన్ ఎన్నికకావడంతో భారత్-బంగ్లా మధ్య సంబంధాల పునరుద్ధరణకు సానుకూల సంకేతాలు వెలువడుతున్నాయి.

## రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు

### 10 కోట్లు డిమాండ్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్

**ముంబై, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)**

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు వచ్చాయి. 10 కోట్లు ఇవ్వాలని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపు వచ్చినట్లు తెలుస్తోంది.అమెరికాలో రిజిస్టర్ అయిన ఫోన్ నెంబర్ నుంచి వాయిస్ నోట్ రూపంలో బెదిరింపు వచ్చిందని ఓ మీడియా కథనం పేర్కొన్నది. ఈ కేసులో ముంబై పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. క్రైం బ్రాంచ్ నేతృత్వంలో దర్యాప్తు మొదలైంది. నెంబర్ ఎక్కడిదో కనుక్కొనేందుకు అమెరికా భద్రతా సిబ్బందితో పోలీసులు టచ్‌లో ఉన్నారు. బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించే పనిలోపడ్డారు. సాంకేతిక ఆధారాల కోసం అధికారులు వెతుకుతున్నారు. కాల్ డేటా రికార్డులు, డిజిటల్ ఆనవాళ్లను పరిశీలిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌కు భద్రతను పెంచనున్నారు. గతంలో కూడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులకు పాల్పడింది. ఆ గ్యాంగ్ అనేక మంది సెలబ్రిటీలను బెదిరించిన దాఖలు ఉన్నాయి.

## ట్రంప్ నిర్ణయాలపై ఇండో అమెరికన్లలో తీవ్ర అసంతృప్తి

**మొదటి పేజీ తరువాయి...**

భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను నిర్వహిస్తున్న తీరును 55 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. కార్నెగి ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ విడుదల చేసిన '2026 ఇండియన్ అమెరికన్ ఆటిట్యూడ్ సర్వే'లో ఈ విషయం వెల్లడైంది.యూగవ్ భాగస్వామ్యంతో నవంబర్ 25, 2025 నుంచి జనవరి 6, 2026 మధ్యలో ఈ సర్వే జరిగింది. ఇందులో వెయ్యి మంది ఇండియన్ అమెరికన్లు పాల్గొన్నారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ట్రంప్ (ఆనీనిజీటె ఉసబీపూ) విధానాలను 55 శాతం మంది వ్యతిరేకించారు. వాణిజ్యం, వ్యూహాత్మక సహకారంలో నెలకొన్న విభేదాలు క్వాడ్ కూటమని, ఇండో-పసిఫిక్ లక్ష్యాలను దెబ్బతీశాయని వారు పేర్కొన్నారు. 25 శాతం మంది మాత్రం ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేదు. మరో 20 శాతం మంది ఆమోదించడం గమనార్హం. మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు ఈ ఆమోదరేటు 48 శాతంగా ఉండటం గమనార్హం.



## ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెలి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు రాసిచ్చిన బాండ్ పేపర్ల గతేమయ్యింది

**మొదటి పేజీ తరువాయి...**

సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదని, గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27 నెలలైనా రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నిధులు పెడతారా, లేదా? అంటూ ప్రశ్నించారు. నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే బ్జడెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టారని, రాజీవ్ యువ వికాసం అంతా బూటకమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని, వాస్తవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50వేలు, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి, ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20 వేలు కోట్ల బ్జడెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపిందని విమర్శించారు . వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అని చెప్పి మాయమాటలు చెప్పారని, ఏటా రూ. 15వేలు రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు చేయగా కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇప్పటి వరకు నెరవేర లేదని అన్నారు. ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత , చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4వేలు పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలని, రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా బ్జడెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.




## ఏఐ ఫలాలను ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరవేద్దాం

**మొదటి పేజీ తరువాయి...**

భారత్ చేరనున్న నేపథ్యంలో ఆ కూటమిలోని అన్ని దేశాలకు పిచాయ్ అభినందనలు తెలిపారు. అమెరికా సారథ్యంలోని 'పాక్స్ సిలికా' కూటమిలో చేరిక వల్ల ఏఐ టెక్నాలజీ, సెమీ కండక్టర్లు, అరుదైన ఖనిజ నిక్షేపాలతో ముడిపడిన అంతర్జాతీయ సప్లై చైన్లకు భద్రత, రక్షణ లభిస్తాయన్నారు.

**భారత ప్రభుత్వంతో కలిసి ఏఐ యాప్స్ తెస్తాం**

'ఏఐ విభాగంలో భారత్ అసాధారణమైన భవిష్యత్తును చూడబోతోంది. ఇందుకోసం మేం కూడా పూర్తి సహకారాన్ని అందిస్తాం. కొత్త ప్రోడక్ట్స్, సామర్థ్యం పెంపు, మౌలిక వసతుల పెంపు ద్వారా చేయూతను అందిస్తాం. భారతీయ కస్టమర్లు, వ్యాపారాలు, డెవలపర్ల కోసం ఏఐ ప్రోడక్ట్స్, సాఫ్ట్‌వేర్లను తయారు చేసే దిశగా ప్రస్తుతం కసరత్తు చేస్తున్నాం. ఏఐ కోచ్ సాఫ్ట్‌వేర్ కోసం 22 గెమ్మా ఓపెన్ సోర్స్ లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్‌ను ఇప్పటికే విడుదల చేశాం'

'కొత్త ఏఐ ప్రోడక్ట్స్ అభివృద్ధి విషయంలో మేం భారత ప్రభుత్వంతోనూ కలిసి పనిచేస్తున్నాం. రైతులకు సకాలంలో వాతావరణ సూచనలను అందించే, రోగుల్లో డయాబెటిక్ రెటినోపతిని గుర్తించే ఏఐ యాప్‌లను ప్రభుత్వంతో కలిసి తీసుకురాబోతున్నాం.వీలైనన్ని ఎక్కువ భారతీయ భాషల్లో ఈ యాప్‌లు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు.

**ఆ ఫీచర్లను భారత్‌లోనే ఎక్కువ వినియోగిస్తున్నారు**

'సర్కిల్ టు సెర్చ్, లెన్స్ లాంటి గూగుల్ స్కామ్ డిటెక్షన్ ఫీచర్లను ప్రపంచంలో ఎక్కువగా భారత్‌లోనే వినియోగిస్తున్నారు. జెమిని యాప్ వినియోగం యావత్ ప్రపంచంలో శరవేగంగా పెరుగుతోంది. ఆ యాప్ 10 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది. ఎంతోమంది భారతీయ కంటెంట్ క్రియేటర్లు యూట్యూబ్ ద్వారా ప్రపంచానికి భారతీయ సంగీతం, కళలు, సంస్కృతిని చూపిస్తున్నారు'

'భారతీయులకు ఏఐ స్కిల్స్‌ను నేర్పడంపైనా మేం ఫోకస్ పెట్టాం. ఇందుకోసం గూగుల్ ఏఐ స్కిల్స్ ప్రోగ్రాం నడుస్తోంది. కోటిమంది భారతీయులకు ఏఐ టూల్స్‌పై అవగాహన కల్పించాలని మేం టార్గెట్‌గా పెట్టుకున్నాం. విద్యార్థులు, కొత్తగా టెక్ ప్రొఫెషన్స్‌లోకి ఎంటరయ్యే వారికి గూగుల్ ఏఐ సర్టిఫికెట్లను జారీ చేసేందుకు మేం వాధ్వానీ ఏఐ కంపెనీతో కలిసి పనిచేస్తున్నాం. ఈ వారం ఆరంభంలోనే దీనిపై నిర్ణయం జరిగింది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ చెప్పారు.

**సముద్ర గర్భ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం**

'భారత్‌లోనే తొలి ఫుల్ స్టాక్ ఏఐ హబ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో ఏర్పాటు చేయబోతున్నాం. ఇందుకోసం రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడి పెడతాం. ఆ ఏఐ హబ్ సామర్థ్యం గిగావాట్ల స్థాయిలో ఉంటుంది. దానివల్ల దేశవ్యాప్తంగా ప్రజలకు ఉద్యోగాలు, ఏఐ టెక్నాలజీ ఫలాలు, కొత్త వ్యాపార అవకాశాలు లభిస్తాయి. భారత్, అమెరికాల మధ్య డిజిటల్ ట్రేడ్ రూట్ల ఏర్పాటులోనూ గూగుల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇరుదేశాల నడుమ వారధిగా పనిచేస్తుంది. అందుకోసం విశ్వసనీయమైన డిజిటల్ ప్రోడక్ట్స్, సముద్రగర్భ కేబుల్స్, ఏఐ హబ్‌లు అవసరం'

'ఇండియా- అమెరికా కనెక్ట్ కార్యక్రమాన్నీ మేం ఇప్పటికే ప్రకటించాం. దీనిలో తొలి ప్రధాన అంతర్జాతీయ సముద్ర గర్భ గేట్‌వేగా విశాఖపట్నం నిలుస్తుంది. వైజాగ్ నుంచి సింగపూర్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల వరకు సముద్ర గర్భ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ కనెక్ట్ అవుతాయి. ముంబయి టు పశ్చిమ ఆస్ట్రేలియా వరకూ సముద్ర గర్భ కేబుల్స్ ఏర్పాటు అవుతాయి. కొత్తగా అమెరికా ఏర్పాటు చేసిన పాక్స్ సిలికా కూటమి ఈవిధమైన సప్లై చైన్ల భద్రతకు హామీ ఇస్తోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ వివరించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఈసీకి జ్యుడీషియల్ అధికారుల సాయం

**మొదటి పేజీ తరువాయి...**

నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అంసతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

# శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ముందు విద్యార్థి సంఘాల నిరసన




పండరి



శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ముందు నిరసన తెలుపుతున్న టీ ఎస్ ఎస్ ఓ అధ్యక్షుడు మీసాల లక్ష్మి నివాస్



కళాశాల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు

**బుద్వేల్, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)**

బుద్వేల్, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్, భవానీ కాలనీ శ్రీ వైష్ణవి మహిళా జూనియర్ కళాశాల పక్కన గల మూడంతస్థుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఇంటర్ ద్వితీయ బైపీసీ విద్యార్థినీ రితిక తివారి ఆత్మహత్య కు గల కారణాలు తెలియరాలేదు.

ఆ బాలిక తండ్రి శైలేష్ తివారి రాజేంద్రనగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయలేదు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ప్రీ ఫైనల్ పరీక్షలు ఉన్నాయని గురువారం మద్యాహ్నం 1:45 నిమిషాలకు ఇంట్లో నుంచి బయలుదేరిందన్నారు. మద్యాహ్నం 4 గంటల సమయంలో మూత్ర విసర్జనకు వెళుతున్నానని చెప్పి కళాశాల భవనం యజమానికి చెందిన పక్క భవనంపైకి వెళ్లి మూడం తస్థుల పై నుంచి దూకిందని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఎవరిపైన ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయలేదు. అయితే రితిక తివారి మరణం వెనుక గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. రితిక తివారి అంత్యక్రియలు పూర్తయిన తర్వాత వారి కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్యం నుంచి వివరాలు సేకరించడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలి పారు.

**నా కళ్ల ముందే దూకేసింది : పండరి**

శ్రీ వైష్ణవి కళాశాల పక్క భవనం మొదటి అంతస్థులో ఉండే పండరి అనే విద్యార్థి కళాశాల వద్ద జరుగుతున్న అరుపులకు తాము ఉంటున్న భవనంపైకి ఎక్కాడు. అప్పటికే రితిక భవనంపై ఉంది. దూరం ఉండి చూస్తుండగా ఆమె కోసం కళాశాలకు చెందిన వారు రాగానే రితిక పై నుంచి దూకేసిందని పండరి మీడియా కు వివరించారు.

**పలు విద్యార్థి సంఘాల నిరసన :**

భవానీ కాలనీ శ్రీ వైష్ణవి మహిళా కళాశాల పక్క భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న రీతిక తివారి మరణంపై పూర్తి స్థాయి విచారణ చేయాలని టీఎస్ఎస్ఓ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్, అధికార ప్రతినిధి రమేశ్ గౌడ్ తో పాటు ఏబీవీపీ, ఎస్ఎమ్. టీఆర్ఎస్వై విద్యార్థి సం ఘాల నాయకులు ప్రదీప్ తదితరులు డిమాండ్ చేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రితిక ఆత్మహత్య చేసుకోవడం విచారకరమన్నారు. విద్యా సంస్థలలో ఇలాంటి దుర్ఘటనలు జరుగడం విషాదకరమన్నారు. విద్యార్థులకు కళాశాలలో మానసిక స్థైర్యం నింపడానికి అవగాహన సదస్సులు. కౌన్సిలింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులపై అనవసర ఒత్తిడిలు, వేదింపులు చేయకూడదన్నారు. అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేయాలని కోరారు.

**కళాశాల కు తాళం, పోలీసుల బందోబస్తు :**

రీతిక ఆత్మహత్య నేపద్యలో శుక్రవారం శ్రీ వైష్ణవి కళాశాల కు యాజమాన్యం తాళం వేసారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు కళాశాల వద్దకు వచ్చి నిరసన కు దిగడం తో రాజేంద్రనగర్ పోలీసులు కళాశాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. కళాశాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకు డ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## నిధులు తాను తెస్తే శిలాఫలకాలు ఎమ్మెల్యే వేయించుకుంటున్నారు

**మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)**

ఐదు సంవత్సరాల కాలంలో మైలార్దేవుపల్లి డివిజన్ అభివృద్ధికి రూ. 114 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని మాజీ కార్పొరేటర్, బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తాను కార్పొరేటర్ గా మంజూరు చేయించిన పనులకు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తానే నిదులు తెచ్చానని శంకుస్థాపన లు చేస్తున్నారని ఇదెక్కడి న్యాయం అన్నారు. నేను తెచ్చిన నిధులు కూడా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఖాతాలో వేసుకోవడం ఎంత వేరకు సమం జసం అన్నారు. ఎమ్మెల్యే గారు మీరు మైలార్దేవుపల్లి డివిజన్ అభివృద్ధికి నిధులు తేవాలని, మీరు అభివృ ద్ధి చేస్తే అభినందిస్తామన్నారు. మా పదవీ కాలం అయిపోయిందిగా ఇప్పటి నుంచి మీరు ఎన్ని నిధులు తీసుకువస్తారో... చూస్తామన్నారు. జీహెచ్ఎంసీలో 338 పనులకు గాను రూ. 86.98 కోట్లు, జలమండలి. ద్వారా 7. 30 కోట్లు, కార్పొరేటర్ స్పెషల్ ఫండ్ ద్వారా కోటి రూపాయలు, ఒక కోటి రూపాయలు జిల్లా మంత్రి ద్వారా రూ. 22 కోట్లు ప్రాజెక్టు ద్వారా మంజూరు చేయించి అభివృద్ధి పనులు జరుగడానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సంవత్సర కాలంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం లేదని, శంకుస్థాపన లు జరుగితే కార్పొరేటర్ గా తనకు పేరు వస్తుందనే కక్ష తో ఈ విదంగా చేసారన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవుపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు జి పాండు యాదవ్, రావుల భాస్కర్, బుచ్చిరెడ్డి, వి.సంతు గౌడ్, ఎన్ను శంకర్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి, సీహెచ్ ప్రభుథాస్, పృధ్వీరాజ్, సీహెచ్ రఘునాథ్, రాజ్ కుమార్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ మాసంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

**టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖాదర్**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)**

రంజాన్ మాసంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలని పిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖాదర్ మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసన్ కలిసి వినతిపత్రం అందజేశారు. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్ష కొనసాగిస్తారని అందుకోసం తరచూ విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. అధిక వేడి కారణంగా సహరీ, ఇఫ్తార్ , రాత్రి ప్రార్థనల సమయంలో ముస్లిం సోదరులు ఇబ్బందుల గురవుతున్నారని వివరించారు. ఈ పవిత్ర నెలలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖను అధికారులను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మతీన్, హమీద్, అబ్దుల్ హక్, మజీద్, ఒబైద్, ఇస్మాయిల్, మక్సూద్, వజీద్ తదితరులు ఉన్నారు.



గుమ్మడి కుమార్ కు బీ ఆర్ ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు గా నియామక పత్రాన్ని అందచేస్తున్న మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి లు

## బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షునిగా గుమ్మడి కుమార్

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)**

మైలార్దేవుపల్లి డివిజన్ లో బీఆర్ఎస్ అధ్యక్షుడుగా గుమ్మడి కుమార్, ఉపాధ్యక్షునిగా సందమోని సురేశ్ ముదిరాజ్ లు నియమితులైనారు. శుక్రవారం శ్రీనగర్ కాలనీలో మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డి నివాసంలో వారి చేతుల మీదుగా గుమ్మడి కుమార్, సందమోని సురేశ్ ముదిరాజ్ లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు మంచి పట్టుందన్నారు. నూతనంగా నియమితులైన గుమ్మడి కుమార్ మైలార్దేవుపల్లి లో అందరిని కలుపుకుపోయి పార్టీ పటిష్టత కోసం పనిచేయాలన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. మైలార్ దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షునిగా నియమితులైన గుమ్మడి కుమార్ మాట్లాడుతూ, తాను ఐదు పర్యాయాలు మైలార్దేవుపల్లి డివిజన్ కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసానని. ఎండు సార్లు యూత్ అధ్యక్షునిగా పనిచేసానన్నారు. పార్టీ పటిష్టత కోసం, రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ గెలుపు కోసం తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, కాటేదాన్, హైదర్ గూడ డివిజన్ల అధ్యక్షులు ఎస్ వెంకటేశ్, చెట్టిగారి నరేందర్ రావు, సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, నోముల రాము యాదవ్, డి రమేశ్ ముదిరాజ్, బండ రాజేశ్ యాదవ్, లక్ష్మీరాజ్, జాలిగం చిత్తారి, అక్కెం రాఘవేందర్ యాదవ్, శీలం తిరుపతిరెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, సరికొండ దుర్గేశ్, కొంపల్లి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



సత్య సాయి కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## సత్యసాయి కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన

**బుద్వేల్, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)**

మార్కండేయనగర్ లో సత్యసాయి పరస్పర సహయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించనున్న సత్యసాయి కళ్యాణ మండపానికి శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టిప్రకాశ్ గౌడ్ సంఘం సభ్యులతో కలసి శం కుస్థాపన చేశారు. మార్కండేయనగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో పొదుపు సంఘం ఆధ్వర్యలో కళ్యాణ మండపం నిర్మించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం సలహాదారుడు, ఆలయ కమిటి అధ్యక్షులు గద్దె క్రిష్ణ, పొదుపు సంఘం వ్యవస్థాపకులు, సలహదారులు గద్దె యాదగిరి, పగిడిమర్రి సూర్యనారాయణ, ఎర్వ సత్యనారాయణ, పగిడిమర్రి వాసు, మునగపాటి విష్ణు, వర్కాల చందు తదితరులు పాల్గొన్నారు.




ఇటీవల మాతృమూర్తి వనంపల్లి జంగమ్మ ను కోల్పోయిన ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డిని ఆయన స్వగ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం భల్లాన్ పల్లి గ్రామంలోని వారి నివాసంలో కలసి పరమార్శిస్తున్న రాజేంద్రనగర్ మండల సీపీఐ నాయకులు జె ఆనంద్ గౌడ్, జె విజయానంద్ గౌడ్, జె సదానందం గౌడ్ లు - బుద్వేల్, ప్రభాత ఉదయం




హౌసింగ్ బోర్డు కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## మౌళిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం: ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్

**బుద్వేల్, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌళిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. శుక్రవారం మైలార్దేవుపల్లి డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో రూ. 9.8 కోట్లతో చరేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్ పనులకు స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. మైలార్దేవుపల్లి డివిజన్ లో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిచడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతగానో ఉందన్నారు. ఎమ్మెల్యేగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారం చూపుతున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు ఎన్ ధనుంజయ, టి ప్రేంగౌడ్, టి సంతోష్ గౌడ్, బి గట్టయ్య, యేసు, బాస శ్రీనివాస్, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజేంద్రనగర్, కాటేదాన్, శివరాంపల్లి, కిస్మత్ పూర్, హిమాయత్ సాగర్‌లలో

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల కారణంగా శనివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. గ్రీన్ వాక్, ప్రెస్టేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు గ్రీన్ వాక్ వేస్, మానస కొండలు, మేడో ద్యాన్స్, హనుమాన్ నగర్, ఏవీఎస్ రెడ్డి కాలనీ మానస వ్యాలీ, ఈద్గా,మసీదు ప్రాంతం , రాజేంద్రనగర్ ప్రధాన రహదారి ప్రాంతం రాజేంద్ర నగర్ , పరిసర ప్రాంతాలు,నారం, గాంధీనగర్ ఫీడర్‌లలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 13.30 వరకు చిన్న నిర్వహణ , బలోపేతం పనుల కోసం రాజేంద్రనగర్, ఏ ఆర్ ఐ గేట్, హన్మాన్ నగర్. గాంధీనగర్ కాలనీ, కొత్వాల్‌గూడ గ్రామం, హిమాయత్‌సాగర్ సరస్సు రోడ్డు పరిసర ప్రాంతాలలో నిర్వహణ పనుల నిమిత్తం సరఫరాల్లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**కాటేదాన్ లో...**

కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు

లక్ష్మీగూడ గ్రామం, ఆర్ జి కె పింక్ క్వార్టర్లు ,వైట్ క్వార్టర్లు, గణేష్ నగర్, బృందావన్ కాలనీ, వాంబే కాలనీ, నిత్య వెంచర్, మోడీ బిల్డర్స్, ఇండస్ట్రియల్ ఏరియా, స్విమ్మింగ్ పూల్ ఏరియా, మల్లన్న టెంపుల్ ఏరియా,



కర్ణిమాత టెంపుల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆయన వివరించారు.

**శివరాం పల్లిలో...**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని హసన్ నగర్ ఫీడర్ పరిధిలో వేసవి కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 1.15 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. హసన్ నగర్, ఇందిరా నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందన్నారు.

**కిస్మత్పూర్ లో...**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు. బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో

మధ్యాహ్నం 03:00 నుండి 04:00 వరకు సరఫరా లో ఆర్మీ మైసమ్మ మెయిన్ రోడ్, కాళికా నగర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, మల్లికార్జున నగర్, అదాష్ నగర్ రోడ్ నెంబర్1 & 5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రి నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, శ్రీర్డి సాయి బాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంత్ నగర్ కమిటీ హాల్, భారతి నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్‌సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించటం, విద్యుత్ సబ్ స్టేషన్ వార్షిక నిర్వహణ మరమ్మత్తుల కోసం శనివారం సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ ఇన్చార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు.

11:00 గంటల నుండి. 12:00 గంటలకు

**మిలిటరీ-II ఫీడర్**

ప్రాంతాలు: పి అండ్ టి కాలనీ ఎ, బి, సి, డి స్పెషల్ బ్లాక్స్, మాపుల్ టౌన్, విశ్వాస్ టౌన్, హైదరాబాద్ ఎన్‌క్లేవ్ ప్రాంతాలు, రిచ్‌మండ్ విల్లాస్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ పి అండ్ టి కాలనీ ఎ, బి, సి, డి , స్పెషల్ బ్లాక్‌ల భాగం, హైదర్ షాకోట్ ఫీడర్ పరిధిలో వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రస్తాహ్ నగర్, తిరుమల గార్డెన్, రాధా రియాల్ట్స్ ఫేజ్-XX, పావని హార్మోన్ విల్లాస్, బచ్‌పన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్ మెయిన్ రోడ్‌లో భాగం, సన్ సిటీఫీడర్ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన హిమగిరినగర్, గంధంగూడ, వెస్ట్ ఎండ్ కాలనీ, శాంతి నగర్, లక్ష్మి నగర్, హైదర్షకోట్ గ్రామం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల ఇంజనీర్లు కోరారు.

# దారి తప్పుతున్న ఓటరు


### ప్రలోభాలు కొమ్ముకాస్తున్న ఓటరు

### డబ్బుకు దాసోహం అయిన ఓటరు

### సామాన్యుడి రాజకీయం పదవులు కలయేనా...??

### వార్డు మెంబర్‌కు 50లక్షలు.. గ్రామ సర్పంచ్ కు కోటి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20(ప్రభాత ఉదయం)**




నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ఉండే అభ్యర్థులను ఎన్నికోవాలంటే సామాన్యుడి చేతిలో ఉన్న వజ్రాయుధం ఓటు. పోలింగ్ సమయంలో ఓటరు విచక్షణతో వేసే ఓటుకు నేతల తలరాతలను తల్లకిందులుగా చేసే శక్తి ఉంటుంది. దేశ భవిష్యత్తు బాగుండాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందాలన్నా విలువలతో కూడిన సమర్థ ప్రభుత్వం ఏర్పాటవ్వాలి. అందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓటు దారి తప్పితే.. గ్రామం పట్టుతప్పుతుంది. అదే అవకాశంగా నాయకులు పావులు కదుపుతారు. మనుషుల్ని విభజిస్తారు. విద్వేషాల్ని రగిలిస్తారు. ప్రేమలు ఉప్పొంగిన చోటే రక్తం పారుతుంది. ఊరు వల్లకాడు అవుతుంది అని మేధావులు చెప్పుతుంటారు. కాని అందుకు భిన్నంగా ఓటర్ల మైండ్ సెట్ మారింది. అభివృద్ధి, సంక్షేమాన్ని గాలి కొదిలేసి ఏ పార్టీ అభ్యర్థి ఎంత ముట్టచెప్పుతున్నారో ఎదురుచూశారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్, ఎంపిటిసి, జడ్పీటిసి, ఎమ్మెల్యే, ఎంపీ, ఏ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఖర్చు అమాంతంగా పెరిగిపోతున్నాయి. దానికి కారణం ఎన్నికలు ఏవైనా.. ప్రలోభాలు సర్వసాధారణంగా మారడమే. కొన్ని చోట్ల వార్డు సభ్యులుగా గెలిచేందుకు లక్షల రూపాయాలు ఖర్చు చేసిన గెలువలేకపోయారు. ఓ గ్రామ పంచాయతీలో వార్డు సభ్యుడిగా గెలువాలంటే రూ.2-రూ.5 లక్షల వరకు ఖర్చు చేశాడంటే అతిశయోక్తి లేదు. ఇలా వార్డు మెంబర్, గ్రామ సర్పంచ్, మున్సిపల్ కౌన్సిలర్ లు లక్షల రూపాయాలు ఖర్చు చేశారని చర్చించుకుంటున్నారు. ఓ గ్రామంలో గ్రామ సర్పంచ్ గా గెలువడానికి ఒక్కో అభ్యర్థి కోటి రూపాయలకు పైగా ఖర్చు చేసినట్లు చర్చించుకుంటున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో కౌన్సిలర్ రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు చేశారంటా. ఇలా ఖర్చు చేసి గెలుపొందిన అభ్యర్థి తన అయిదేండ్ల పదవీ కాలంలో తాను ఖర్చుచేసిన డబ్బులు ఏ రూపంలో సంపాదించుకోగలరు అనేది ప్రశ్నగా మారింది? అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ఏమాత్రం తీసిపోనట్లుగా తాయిలాలు, నగదు పంపిణీ జరిగాయని ఆరోపణలు రావడంతో భవిష్యత్ లో సమర్థపాలన అందించి ప్రజలకు సేవలదింస్తా అనే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందడం కలగానే మిగిలిపోయే అవకాశం ఉంది. ఓటర్లు ప్రలోభాలాకు లొంగినన్నీ రోజులు అభివృద్ధి జరుగదని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇక నైన ఓటరు మారి అభివృద్ధి పథంలో నడిచే నాయకులకు ఓటు వేసి గెలిపించాలమి మేధావులు పేర్కొన్నారు.

**నాడు... నేడు**

రాజకీయ విలువలు, వ్యక్తిత్వం ప్రాతిపాదికగానే 1990వ దశకం వరకు ఎన్నికల్లో ఓటర్లు ఓట్లు వేసేవారు. కాలక్రమేణ రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభాలాకు గురిచేయడంతో ఓటర్లు విద్యా, వైద్యం, ఉపాధి, రవాణ, అభివృద్ధి, సంక్షేమ, మౌలిక వసతులు వదిలేసి ఎక్కడ ఓటుకు ఎక్కువ డబ్బులిస్తారో వారి వైపు మొగ్గు చూపడం ఆనవాయితీ మారింది, ప్రజ సమస్యలపై ప్రశ్నించాల్సిన ఓటర్లను రాజకీయ పార్టీ నాయకులు ప్రలోభాలాకు గురి చేస్తుండటంతో నేడు ప్రజాస్వామ్యం అపహాస్యంగా మారిందని వృద్ధులు, రాజనీతివేత్తలు చెబుతున్నారు. ఓటర్లు, నాయకుల్లో నాటి విలువలు కనుమరుగయ్యాయని పేర్కొంటున్నారు. ప్రస్తుతం రాజకీయాల్లో కులం, మతం, భాష, ధన ప్రభావాలతో ఓటు విలువ దిగజారిందని అభిప్రాయపడుతున్నారు. ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటుహక్కు వినియోగించుకోవాలని.. సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సూచిస్తున్నారు.

**డబ్బుకు దాసోహమవుతున్న ఓటరు**

ఈ రోజుల్లో డబ్బుంటే ఏదైనా సాధ్యమే,డబ్బులు ఉంటే తిమ్మిని బమ్మి చేయవచ్చు అన్న చందం గా ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలే నిదర్శనం. ఈ ఎన్నికల్లో ఉన్నోళ్లు, డబ్బులు ఎక్కువగా ఖర్చు పెట్టినోళ్లు, జిల్లాలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, కౌన్సిలర్లు గా గెలవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. డబ్బుకు ఓటరు దాసోహం అయ్యాడు ఎన్నికల సమయంలోనే ఎవరు ఎంతిస్తున్నారని ఆరా తీయడమే ఇందుకు నిదర్శనం. దీంతో అభ్యర్థులు కూడా గతంలో ఎన్నడూ లేనంతగా విపరీతంగా డబ్బులు ఖర్చు చేశారు. పోటీ చేసిన ప్రతి అభ్యర్థి నుంచి ఓటరుకు ముడుపులు అందాయి. కొన్ని చోట్ల ఎవరు ఎక్కువ డబ్బు పంపిణి చేశారో వారికే ఓటు వేసి గెలిపించుకున్నారు.

**అత్యంత అవినీతిపరుడుగా మారుతున్న ఓటరు**

గతంలో ఓటు హక్కు నీతివంతుడు, అభివృద్ధి పథంలో నడిపించే వారికి తమ ఓటు వేసి గెలిపించుకునేవారు. నేడు ఆ పరిస్థితులు కనుమరుగయ్యాయి. ఏ ఎన్నికలు వచ్చిన సరే ఎన్నికల సమయంలో ఓటు వేసేందుకు ఓటర్లు తమకెంతా అందుతాయో అని ఎదురు చూస్తున్నారు. గత పదేండ్లలో మద్యం, డబ్బు, ఇతర కానుకలు ఇస్తేనే ఓటరు తమ ఓటును వేసి గెలిపించుకుంటున్నారు. తాజాగా జనవరి నెలలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటుకు రూ.1,000 నుంచి 2,000 వరకు పలికింది. మున్సిల్ ఎన్నికల్లో కనీస ఓటు ధర రూ.5000 పలికింది. కొన్ని మేజర్ గ్రామాల్లో ఓటుకు రూ.1500 నుంచి రూ.5వేలు వరకు ఇవ్వగా మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ధర రూ.5 వేలకు చేరడం ఆందోళన కలిగిస్తోంది. డబ్బులు తీసుకోని కొందరికి వస్తువులు, ఖరీదైన చీరలు, ఇతర గిఫ్టు అందించారు. మొత్తంగా గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లు గతంలో ఎన్నడూ కనీవినీ ఎరగని రీతిలో ఎన్నికలు జరిగాయి. సామాన్యులు ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే పరిస్థితులు అసలేవు.

**దయనీయంగా మారిన ఓడిపోయిన అభ్యర్థుల పరిస్థితి**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో రూ.లక్షల్లో ఖర్చు చేసి ఓడిపోయిన వారి పరిస్థితి దయనీయంగా ఉంది. కక్కలేక మింగలేని పరిస్థితి ఉంది. రాజకీయాల్లో పదవులు దక్కించుకోవాలన్న ఆతృతతో ఉన్న ప్లాట్లు, భూములు అమ్మి వచ్చిన డబ్బులతోపాటు అప్పులు తెచ్చి ఓటర్లకు పంచిన నేతల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వెళ్లి అడుగుదామంటే ఓటర్ల దృష్టిలో పరువుపోయే పరిస్థితి. ఓటమితో వచ్చిన బాధ కంటే ఇప్పుడు అప్పులు ఎలా తేర్పాలన్న టెన్షన్ ఓడిపోయిన అభ్యర్థులకు పట్టుకుంది. ఇలాంటి వారు చాలా మంది ఓటమి తర్వాత ఇళ్ల నుంచి బయటకురాలేక లోలోపల కుమిలిపోతున్నారు.

**చుక్క సుదర్శన్ రెడ్డి**
**సామాజికవేత్త**

## వెంకట సాయి హోమ్స్‌లో ఘనంగా లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)**



కుత్బుల్లాపూర్ సర్కిల్ నిజాంపేటలో వెంకట సాయి హోమ్స్‌లో శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం 5 గంటల నుంచి శాస్త్రోక్తంగా హోమం, శివ పార్వతుల కళ్యాణం, గోమాత పూజ, అన్నసమారాధన నిర్వహించారు. అలాగే సాయంత్రం స్వామివారి పల్లకీ సేవలో ఉత్సవ మూర్తులను కాలనీలోని అన్ని వీధుల్లో ఊరేగింపుతో పాటు భక్తి శ్రద్ధలతో కోలాటం, ఆట పాటల నృత్యాలతో సంబురంగా నిర్వహించారు.ఉదయం ఐదు గంటలనుంచి కాలనీ వాసులు కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని తమ ఇష్ట దైవానికి మొక్కులు చెల్లించుకున్నారు.స్వామివారికి వివిధ రకాల బంగారు ఆభరణాలతో అలంకరణ చేయడంతో పాటు స్వామివారిని పట్టు వస్త్రాలను ధరింపచేసి వేద పండితుల ఆశీర్వాదాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వెంకట సాయి హోమ్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, ఆహ్వానితులు తదితరులు పాల్గొన్నారు.






## శిక్షణ పూర్తి చేసుకొని గద్వాల జిల్లాకు చేరిన పోలీస్ జాగిలం ఆర్య

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం)**

జోగులాంబ గద్వాల్ జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగిలం ఆర్య తో, డాగ్ హ్యాండిలర్ భీమేష్, ఎ.ఆర్.పిసి - 2929, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి రవికుమార్, ఎ.ఆర్.పిసి - 2721, ఆర్.ఐ. లు నరేష్, వెంకటేష్ లు మర్యాదపూర్వకంగా లిజిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ని కలిశారు.ఐఐటిఏ మొయినాబాద్ నందు ఎనిమిది నెలల బేసిక్ ట్రైనింగ్ ను పూర్తి చేసుకున్న ఆర్య జోగులాంబ గద్వాల జిల్లాకు కేటాయించినట్లు, ఆర్య ప్రేలుడు పదార్థాలు కనుగొనడంలోప్రత్యేకంగా శిక్షణ పొందినట్లు ఆర్.ఐ. నరేష్ ఎస్పీ కి తెలిపారు.అనంతరం పోలీస్ జాగిలానికి హ్యాండిలర్ గా వ్యవహరిస్తున్న ఎ.ఆర్ కానిస్టేబుల్ భీమేష్ ఆర్డర్ ప్రకారం పోలీస్ జాగిలం ఆర్య, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు కి రిపోర్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ ... ప్రస్తుతం జిల్లాకు కేటాయించబడిన ఎక్స్ ప్లోసివ్ డిటెక్టర్ జాగిలం ఆర్య తో పాటు ఒక నార్కోటిక్ జాగిలం జిమ్మీ మరియు రెండు ట్రాకర్స్ చార్లీ, హనీ జాగిలాలు ఉన్నట్లు తెలిపారు. జాగిలాలకు వసతి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, కాలానుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సంరక్షించాలని డాగ్ హ్యాండిలర్, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి లకు తెలిపారు. అలాగే నూతనంగా చేరిన ఎక్స్ ప్లోసివ్ డిటెక్టర్ ఆర్యతో జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ విభాగం మరింత అప్రమత్తంగా సమర్థవంతంగా సేవలందించేందుకు సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తో పాటు అదనపు ఎస్పీ కె. శంకర్ , రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నరేష్, వెంకటేష్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి , డాగ్ హ్యాండ్లర్ భీమేష్, డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్‌ను శాలువాతో సన్మానిస్తున్న నాయకులు

## మున్సిపాలిటీని సమగ్ర అభివృద్ధి చేపట్టి ఆదర్శంగా అభివృద్ధి చేస్తా

### ఐజ మున్సిపల్ నూతన చైర్మన్ సీఎం సురేష్

### ఐజ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన సీఎం సురేష్‌ను సన్మానించిన నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి (ఐజ), ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం)**


ఐజ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేపట్టి ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ తెలిపారు. శుక్రవారం అయిజ మున్సిపాలిటీ ఎన్నికలలో విజయం సాధించి చైర్మన్ గా ఎన్నికైన సిఎం సురేష్ ని మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ను సన్మానించిన వారిలో కాపులకుంట సుధాకర్ రెడ్డి, గుర్రొనిపల్లి ఈశ్వరయ్య, కేశన్నగారి రాఘవేంద్ర, పెద్దొడ్డి ఎంసి నారాయణ రెడ్డి, వై భాస్కర్ రెడ్డి లు ఉన్నారు.



## వడ్డేపల్లి చైర్మన్ మంజుల ధర్మని సన్మానించిన నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి (వడ్డేపల్లి)**

వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మంజుల ధర్మా ను గద్వాల పట్టణానికి చెందిన మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వడ్డేపల్లి మండలం మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులు నాయకత్వంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తు పై గెలిచి గణ విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపులకుంట సుధాకర్ రెడ్డి, గుర్రొనిపల్లి ఈశ్వరయ్య, కేశన్నగారి రాఘవేంద్ర, పెద్దొడ్డి ఎంసి నారాయణ రెడ్డి, వై భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా సీనియర్ విలేఖరి బనగిరి గోవర్ధన్ రెడ్డి జన్మదినం వేడుకలు

**కూకట్‌పల్లి , ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం)**

సీనియర్ పాత్రికేయులు బనగిరి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం బాలానగర్ లో ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి నియోజకవర్గంకు చెందిన పలువురు పాత్రికేయులు, వివిధ పార్టీల నేతలు రాజుకాలనీలోని గోవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పూల మాల వేసి శాలువా కప్పి కేక్ ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చింతా నర్సింగ్ రావు, పంతం వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, చైతన్యా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు మదన్ మోహన్, కిరణ్ కుమార్, మట్టే ప్రసన్న, సిపిఎం నేత ఐలాపురం రాజశేఖర్, గుండెటి నర్సింగ్ రావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పరిశోధన ఫలితాలతో కూరగాయ పంటలలో అధిక దిగుబడి

## జాతీయ సదస్సులో శాస్త్రవేత్తలు, నిపుణులు





**హైదరాబాద్ (రాజేంద్రనగర్), ఫిబ్రవరి 20 (ప్రభాత ఉదయం)**

దేశవ్యాప్తంగా చేపడుతున్న ముమ్మర పరిశోధనలు,ఆవిష్కరణలతో కూరగాయ పంటల్లో అధిక దిగుబడులు సాధ్యమవుతున్నాయని దేశవ్యాప్తంగా జాతీయ సదస్సుకు హాజరైన నిపుణులు, శాస్త్రవేత్తలు తెలిపారు. హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న కూరగాయల పంటలపై అఖిలభారత సమన్వయ పథకం 44వ వార్షిక సమావేశం కార్యక్రమానికి హాజరైన సుమారు 300 మంది శాస్త్రవేత్తలు పలు పరిశోధన అంశాలు పంచుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కొరతగా ఉన్న కూరగాయల సమస్యను పరిష్కరించడానికి 908 కి పైగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలో ఎనిమిది వందలకు పైగా ఉత్తమ కూరగాయల సాగు వాలంటీర్లుగా రైతులను తీర్చిదిద్ది, వారిచేత ఇతరులకు శిక్షణ ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆదాయం రెండింతలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు రైతులకు అందుబాటులో మార్కెటింగ్ వ్యవస్థను తీసుకొస్తామని, అలాగే ప్రత్యేకించి కూరగాయల ఉత్పాదకతను పెంచడానికి దేశవ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతులను రైతులకు పరిచయం చేస్తామన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లో భాగంగా గ్లోబల్ సమ్మిట్ లో 12 ఫోకస్ ఏరియాల తో ఉద్యాన రంగాన్ని రాష్ట్రంలో బలోపేతం చేసేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నామని , రాష్ట్ర జిడిపి మూడు ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడానికి రైతుల పాత్ర ముఖ్యమని, అలాగే సమతుల్య ఎరువుల వాడకంతో నేలల్లో కర్బన శాతం పెంచుకోవాలి. ప్రస్తుతం 0.3 శాతం కర్బనం ఉందని వ్యవసాయ కార్యదర్శి సురేంద్రమోహన్ అన్నారు.దేశంలో ఉద్యాన రంగం ప్రాముఖ్యత రోజు పెరగడం శుభదాయకమని, ఉద్యాన పంటల విలువ సాలిన 7.6 లక్షల కోట్లు ఉందని భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుధాకర్ పాండే అన్నారు. గత 12 సంవత్సరాల్లో ఉద్యాన పంటల విస్తీర్ణం రెండింతలు అయిందని, 2047 నాటికి 747 బిలియన్ డాలర్ల విలువతో ఈ రంగం ఉంటుందన్నారు. దేశంలో13% సాగు విస్తీర్ణంలో 36.9 కోట్ల టన్నుల ఉత్పత్తి సాధ్యమవుతుందన్నారు. 2047 నాటికి 59.9 కోట్ల టన్నుల ఉత్పత్తి అవసరం ఉందని తెలిపారు, ధాన్యాల ఉత్పత్తి వినియోగం నెలకు 11 కిలోల నుండి 9 కిలోలకు తగ్గిందని, అదే విధంగా ఉద్యాన ఉత్పత్తుల వినియోగం ఐదు కిలోల నుండి 9.7 కిలోలకి పెరిగిందని ఆయన పేర్కొన్నారు. స్పీడ్ బ్రీడింగ్, స్పీడ్ జీనోమిక్స్, జీనోమ్ ఎడిటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను కూరగాయల అభివృద్ధికి వాడుకోవాలి. సాలీనా 5700 కోట్ల రూపాయలు విలువైన పంటకోత అనంతరం ఉద్యాన ఉత్పత్తుల నష్టం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో పర్యావరణ మార్పులకు తట్టుకునే, ఎగుమతికి అనువైన, పలు చీడపీడలు తట్టుకునే, మేలైన నీటి వాడకం, అధిక పోషకాలు కలిగిన కూరగాయల రకాలను అభివృద్ధికి పరిశోధనలను ముమ్మరం చేయాలని కోరారు. విత్తన ఉత్పత్తిలో మేలైన సాంకేతిక పద్ధతులు ఇప్పటికే అభివృద్ధి చేశామని చెప్పారు. గతంలో మూడు లక్షల ఎకరాల్లో ఉన్న కూరగాయ సాగు ఒక్క లక్ష ఎకరాలకు పడిపోయిందని, వెంటనే మరో రెండింతల మేర ఈ విస్తీర్ణం పెరగాల్సిన అవసరం ఉందని ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఉత్తమ టెక్నాలజీలను మనం వాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరో రెండు నెలల్లో రాష్ట్రంలో ఉన్న 400 రైతు ఉత్పత్తి కంపెనీ సభ్యులకు కూరగాయ ఉత్పత్తిలో మేలైన శిక్షణ ఇస్తే బాగుంటుందని తెలిపారు. అలాగే విశ్వవిద్యాలయానికి మిరప, ఔషధ మొక్కల్లో ఏఐసిఆర్పి కేంద్రాలు మంజూరు చేయాలని ఐ సి ఏఆర్ ను కోరారు.దేశంలోని 60 పరిశోధన స్థానాలు కూరగాయలపై ముమ్మర పరిశోధనలను చేపడుతున్నాయని భారతీయ కూరగాయల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఐదు దశకాలలో 640 నూతన కూరగాయల రకాలు అభివృద్ధి చేశామని, వైరస్ ను తట్టుకునే రకాలు, అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాలపై పరిశోధనలపై దృష్టి సారిస్తున్నామన్నారు.

**పబ్లికేషన్స్ విడుదల**

2025 కు ఉత్తమ ఏఐసి ఆర్ పి కేంద్రంగా ఎంపీ కెవి, రాహురి కి అందింది. ఈ సందర్భంగా ఏఐసిఆర్ పి వార్షిక నివేదిక, ఉద్యానవర్సిటీ వార్షిక నివేదిక, బెండ, బీరలో డ్రోన్ పరిశోధనపై రచనలను ఈ సందర్భంగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బెంగళూరులోని ఐ హెచ్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ టికె బెహరా, అని ఎన్ పి జి ఆర్ డైరెక్టర్ డాక్టర్ జిపి సింగ్, మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ లవశీడి, ఎన్ ఐ ఆర్ సి ఏ రాజమండ్రి డైరెక్టర్ డాక్టర్ శేష మాధవ్, పరిశోధన సంచాలకులు లక్ష్మీనారాయణ, లోకల్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిత కుమారి, డాక్టర్ చీనా, డాక్టర్ పి ప్రశాంత్, దేశవ్యాప్తంగా కూరగాయల్లో పరిశోధన చేస్తున్న 300 మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



గద్వాల మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న తుమ్మల జయలక్ష్మి నరసింహ యాదవ్



మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన ధ్రువీకరణ పత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకుంటున్న చైర్మన్ జయలక్ష్మి



ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని పూలమాలతో సన్మానిస్తున్న నూతన మున్సిపల్ చైర్మన్ జయలక్ష్మి నరసింహ యాదవ్ దంపతులు

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

## గద్వాల నూతన మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి నరసింహ యాదవ్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం)**

తనపై నమ్మకంతో గెలిపించినందుకు అనుక్షణ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని గద్వాల్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మీ నర్సింహ్మా యాదవ్ అన్నారు. శుక్రవారం గద్వాల మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు, చైర్మన్ దొంత అంజలితో పా టు వైస్ చైర్మన్ శంకర్ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య బాధ్యతలు చేపట్టారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లతో పా టు పాలకవర్గ సభ్యులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జానకీరాం సాగర్ తో పాటు పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు ఘనంగా శా లువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జయలక్ష్మీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడ ఏలాంటి సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం పాలక వర్గ సభ్యుల సమన్వయంతో సలహా సూచనలు పాటిస్తూ మున్సి పాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.

# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

## కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు..అభినందించిన శశిథరూర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం)**



ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్‌లో దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ చాలా బాగా జరిగిందంటూ కొనియాడారు. పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. 'అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన' అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు. ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనసమూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు. పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. 'ఓరియన్' అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని కోరారు. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి. ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయని శశిథరూర్ తెలిపారు. ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.



## స్వర్గీయ వెన్నం రాఘవేందర్ రెడ్డికి

# నివాళులు అర్పించిన మంత్రి కోమటి రెడ్డి

## పాల్గొన్నటీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి(తొర్రూరు), ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం):**

రాష్ట్ర కాంగ్రెస్ సంవిధాన్ బచావో కమిటీ సభ్యులు, రెడ్యాల గ్రామ మాజీ సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టీవీ చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి తండ్రి వెన్నం రాఘవేందర్ రెడ్డి దశదిన కార్యక్రమం వారి స్వగ్రామమైన రెడ్యాల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి పాల్గొని రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు డాక్టర్ ఉమా మురళి నాయక్ , అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

## ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు

## రూ.37వేలు నగదు,రెండు బైకులు,రెండు ఫోన్లు స్వాధీనం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20(ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలం జాంపల్లి గ్రామ శివారులో పేకటా స్థావరంపై ధరూర్ ఎస్ఐ నందికర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులో ఇద్దరి పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. రూ.37వేల నగదు, రెండు బైక్ లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరి కొందరు పరారీ అయినప్పటికి వారిపై కూడ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.



# మతాలు వేరైనా.. మనుషులందరమూ ఒక్కటే

## శాంతి సమావేశంలో బాలానగర్ ఏసీపీ పింగళి నరేష్ రెడ్డి పిలుపు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలో శాంతీ సామరస్యం, భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపు కోవాలని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం బాలానగర్ పోలీసు స్టేషన్ లో రంజాన్ పండుగను పురస్కరించుకుని బాలానగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి.నరసింహ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు అనేవి ఆయా మతాలను ఆచరిస్తున్న సందర్భంగా వచ్చినవి అని అన్నారు. మతాలు వేరైనా మనుషులం అంతా ఒక్కటే అని పేర్కొన్నారు. ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ పండుగలను మంచి స్నేహపూర్వకమైన వాతావరణంలో ఆత్మీయ బంధాలు ముడివేసుకునేలాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఏ మతం వారైనా ఆయా మతాల వ్యక్తులు నిర్వహించుకునే పండుగలను తప్పకుండా గౌరవించాలని అప్పుడే నిజమైన మానవతా మనుషులుగా నిలుస్తామని అన్నారు. బాలానగర్ సిఐ నరసింహ రాజు మాట్లాడుతూ బాలానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో త్వరలో జరగబోయే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పవిత్ర రంజాన్ ఉపవాస దినాల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టే శక్తులు, వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తులు కదలికలను ఎవరైనా గమనిస్తే తక్షణమే సమాచారాన్ని డయల్ 100 కు గానీ లేక బాలానగర్ పోలీసులకు గానీ తప్పకుండా తెలియజేయాలని కోరారు. మతాలు ఏవైనా కావచ్చు జరిగే పండుగలను శాంతి యుత వాతావరణంలో జరుపుకున్నప్పుడే ఆ పండుగకు అర్థం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సక్రమ్, ఎస్.ఐ హాజీ మియా, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు


# డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

**సంగారెడ్డి,ఫిబ్రవరి20(ప్రభాత ఉదయం)**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురిని ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారనే సమాచారం మేరకు మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అమీన్‌పూర్‌లోని ఓ మార్బుల్ షాపుపై దాడి చేశారు. నిందితుల వద్ద అక్రమంగా నిల్వవున్న 2.7 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి డ్రగ్స్ పెడలర్స్ తో పాటు డ్రగ్స్‌ను అమీన్ పూర్ పోలీసులకు అప్పగించారు. రాజస్థాన్‌కు చెందిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని నిందితుడిని త్వరలో పట్టుకుంటామన్నారు. ఎవరైనా డ్రగ్స్ కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# మెరుగైన సేవలకై..
# జలమండలి.. బస్తీ బాట..!





### ప్రజలతో మమేకమవడానికి వినూత్న కార్యక్రమం

### శేరిలింగంపల్లి వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించిన అశోక్ రెడ్డి

### ఉదయం 6 గంటలనుంచే అధికారులు బస్తీలలో పర్యటనలు

### ఎస్ఆర్ నగర్ డివిజన్ పరిధిలో పర్యటించిన జెఎండీ మయాంక్ మిట్టల్

### తమ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన ఈడీలు, సీజీఎంలు జీఎంలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం)**

జలమండలి పరిధిలో తమ సేవలను సమర్థవంతంగా అందించే విధంగా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి.. ప్రజలనుంచి నేరుగా సమస్యలు తెలుసుకునే విధంగా 'జలమండలి.. బస్తీ బాట ' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది.అందులో భాగంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఉదయం 6 గంటలకు శేరిలింగంపల్లి వార్డులోని శంకర్ నగర్, హుడా కాలనీ, దీప్తి శ్రీ నగర్, మియాపూర్ ప్రాంతంలో పర్యటించారు.

శంకర్ నగర్ లో నీటి సరఫరా సమయంలో పలు ఇండ్లలో తనిఖీలు చేసి నీటి నాణ్యతను పరిశీలించారు. నేరుగా వినియోగదారులతో ముచ్చటించిన జలమండలి ఎండీ సరఫరా సమయాలు, సరిపడా నీరు సరఫరా అవుతున్నాయో, లేదో అడిగి తెలుసుకున్నారు. దానికి వారు అవసరానికి సరిపోతున్నాయని ఎండీ చెప్పారు. మరో ఇంటిని సందర్శించిన ఎండీ తాగునీటితో ప్రాంగణం కడిగి నీటిని వృథా చేయడంతో యజమానిని పిలిచి.. విలువైన నీటిని వృథా చేసినందుకు ఆగ్రహం వ్యక్తం చేసారు. నీటి ప్రాంగణాలు కడగటానికి మాపు లేదా వస్త్రాన్ని వినియోగిస్తే నీటి వృథా ఉండదని హితవు పలికారు. ఇది మళ్ళీ పునరావృత్తం అయితే పెనాల్టీ విధిస్తామని హెచ్చరించారు.తదుపరి.. మరొక ఇంటిలో బోరు నీటిని మొక్కలకు, ప్రాంగణం కడగడం చూసిన ఎండీ ఇంకుడు గుంత నిర్మించేంత ఖాళీ స్థలం ఉండటంతో ప్రాంగణంలోని వృథా నీటిని ఇంకుడు గుంతలోకి మళ్లించుకోవాలని సూచించారు. రూఫ్ వాటర్, వాన నీటిని భూమిలోకి ఇంకించేవిధంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. దానికి జలమండలి సాంకేతిక సహాయం అందిస్తుందని ఇంటి యజమానికి చెప్పారు.

అనంతరం హుడా కాలనీలో సీవరేజ్ మ్యాన్ హోల్ డీ-సిల్టింగ్ పనులను పరిశీలించిన ఎండీ.. మాల్ హోల్ లలో వెలువడ్డ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. రోడ్డుకు సమాంతరంగా లేని మ్యాన్ హోళ్ళను, ధ్వంసమైన మ్యాన్ హోళ్ళను గుర్తించి పునర్నిర్మాణం చేయమని సూచించారు. దానికి సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించమని చెప్పారు.

అనంతరం మియాపూర్ ప్రధాన రహదారిపై సీవరేజ్ చొకేజి అయిన మ్యాన్ హోల్ వద్ద డీ-సిల్టింగ్ పనులను పరిశీలించారు. మాన్ హోల్ చొకేజి కారణాలను ఆరాతీయగా.. ప్రధాన రహదారిపై కొత్త రోడ్డు నిర్మించే సమయంలో సంబందించిన శాఖ మ్యాన్ హోళ్ళను మూసివేశారని, దాంతో సీవరేజ్ లైన్ లో సిల్ట్ చేరి సమస్య తలెత్తిందని.. కొత్త రోడ్డు నిర్మాణంతో మ్యాన్ హోళ్ళ గుర్తింపు కష్టతరంగా మారిందని అధికారులు ఎండీకి వివరించారు. దానికి ఎండీ తాత్కాలికంగా సీవరేజ్ లైన్ ను సమీపంలోని ట్రంక్ మెయిన్ కు మళ్ళించి సమస్యను తగ్గించాలని సూచించారు. శాశ్వత పరిష్కారంగా చొకేజి అయిన లైనుకున్న మ్యాన్ హోళ్ళను గుర్తించడానికి మార్గాలను అన్వేషించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు చెప్పారు. జలమండలి పరిధిలో తాగునీటి, మురుగునీటి సమస్యలు, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి 'జలమండలి.. బస్తీ బాట' కార్యక్రమాన్ని రూపొందించిందని, ఇందులో భాగంగా ఎండీ నుంచి మేనేజర్ వరకు ప్రతీ మంగళవారం, బుధవారం, శుక్రవారం, శనివారం ఉదయం 7 గంటలనుంచి 10 గంటల వరకు బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తూ సమస్యలను తెలుసుకుంటారని చెప్పారు. అనంతరం యధావిధిగా కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వివరించారు.ఈ పర్యటనలో క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడి.. మంచినీరు, సీవరేజ్ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తారని చెప్పారు. దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించుకుంటారని చెప్పారు. అలాగే, నీటి వృథాను తగ్గించి, భూగర్భ జలాలను పెంచే విధంగా ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పిస్తారని చెప్పారు.


**ఎస్ఆర్ నగర్ డివిజన్ పరిధిలో పర్యటించిన జెఎండీ మయాంక్ మిట్టల్**

ఎస్ఆర్ నగర్ డివిజన్ పరిధిలో ఫతేనగర్ సెక్షన్ పరిధిలోని కైలాశ్ నగర్ పరిసర ప్రాంతాల్లో తనిఖీ నిర్వహించి పెండింగ్‌లో ఉన్న ఎంసీసీ ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. కాలనీల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ ఫిల్లింగ్ పాయింట్లను సెక్షన్ కార్యాలయ ప్రాంగణానికి మార్చాలని సూచించారు. అనంతరం ప్రశాంత్ కాలనీలో వచ్చిన మురుగు ఓవర్‌ఫ్లో ఫిర్యాదును పరిశీలించారు. ఫతేనగర్ సెక్షన్ పరిధిలోని కైలాశ్ నగర్‌లో నిర్వహించిన తనిఖీలో, నీటి సరఫరా నాణ్యత, ప్రెషర్,షెడ్యూల్ అమలు సంతృప్తికరంగా ఉన్నట్లు గుర్తించారు.

హైదరాబాద్ రీజియన్ ఈడీ సామ్రాట్ అశోక్ ఫాతిమా మస్జిద్, టోలిచౌకిలో కలుషిత నీటి ఫిర్యాదులు, లో-ప్రెషర్ ఫిర్యాదులు, షేక్‌పేట్, నానల్ నగర్ ప్రాంతాల్లో సీవరేజ్ సమస్యల పరిస్కారానికై అధికారులతో చర్చించారు.

సుభాష్ నగర్, గణేష్ గ్రౌండ్, నెహ్రూ నగర్, గురుమూర్తి నగర్, కేపీహెచ్ బి కాలనీ, ఆదర్శ్ నగర్, ఇందిరా నగర్, పద్మా నగర్ ప్రాంతాల్లో అధికారులతో పాటు పర్యటించిన సైబరాబాదాద్ రీజియన్ ఈడి సంతోష్.

మల్కాజిగిరి రీజియన్ ఈడీ పంకజ అధికారులతో రామంతాపూర్ సెక్షన్ పరిధిలోని శ్రీనివాసపురంలో బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. దీర్ఘకాలిక కలుషితం నీటి సరఫరా కాలుష్య ఫిర్యాదుల మరమ్మత్తు పనులు పరిశీలించారు. నీటి సరఫరాను పరిశీలించి, సరఫరా సమయంలో తాగునీటి నాణ్యత తనిఖీ చేశారు.ఉదయం 6 గంటలనుంచే జలమండలి సిజిఎంలు, జీఎంలు, అధికారులు క్షేత్ర తనిఖీలు నిర్వహిస్తూ తమ తమ పరిధిలో నీటిసరఫరా సివరేజ్ పనులను మెరుగుపరిచేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డైరెక్టర్లు వినోద్ భార్గవ, నారాయణ, శ్రీనివాస రెడ్డి సీజీఎంలు, జీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తకోట మున్సిపల్ ఎన్నికల్లో
# 100% గెలిచిన మిత్రులు

## స్నేహం గెలిచింది - 100% స్ట్రైక్ రెట్‌తో...

**కొత్తకోట, ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం)**

ఇటీవల జరిగిన కొత్తకోట పురపాలక సంఘం ఎన్నికలలో కొత్తకోట పట్టణానికి చెందిన 91- 92 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల బృందం గుర్తింపు పొందిన పార్టీల నుండి నలుగురు మిత్రులు పోటీ చేసి అఖండ విజయం సాధించారు . 1వ వార్డు నుండి పాపయ్య గారి రవీందర్ రెడ్డి , 4వ వార్డు నుండి ఎరుకలి తిరుపతయ్య , 10వ వార్డు నుండి సంజీవ్ యాదవ్ , 6వ వార్డు నుండి జనంపల్లి సుభాష్ ప్రతినిధిగా వారి కూతురు జనంపల్లి అఖిల పోటీ చేయగా అందరూ కూడా విజయం సాధించారు . వీరి గెలుపునకు 91- 92 పూర్వ విద్యార్థులు పార్టీలకు అతీతంగా విశేషంగా కృషిచేసి అభ్యర్థులను గెలుపు బాటలో నడిపించారు . ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్ కె ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసి గెలుపొందిన మిత్రులను అభినందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు .ఈ నలుగురు మాత్రమే కాకుండా వీరి మిత్రబృందం నుండి 8వ వార్డు నుండి భీమ చంద్రకాంత్ ,7వ వార్డు నుండి పోతులపల్లి గాయత్రి సత్యం సాగర్ గెలుపొందడం విశేషం వీరి గెలుపునకు వీరందరూ కృషి చేసి పోటీ చేసిన ఆరుగురిని గెలిపించుకుని వంద శాతం స్ట్రైక్ రేట్ సాదించారు. కార్యక్రమ అనంతరం సన్మానించిన మిత్రులను గెలిచిన అభ్యర్థులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 91-92 పూర్వ విద్యార్థుల మిత్ర బృందం నుండి భీమా కిషోర్ కుమార్ , నవీన్ రెడ్డి , సతీష్ కుమార్, మాధవరెడ్డి , స్టార్ ఆంజనేయులు , శ్రీనివాసులు , ఓబుల్ రెడ్డి , రాములు యాదవ్ , హరికృష్ణ గౌడ్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసర సమయంలో
# రక్తదానం చేసిన యువకుడు

**మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రభత ఉదయం)**

కోరుట్ల పట్టణంలోని ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విజయ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్ పల్లి పట్టణంలోని ఎం ఎం ఎం సెల్ పాయింట్ నిర్వాహకుడు, సామాజిక సేవకుడు చిట్యాల మహేష్ కి సమాచారం తెలుపగ మహేష్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. వారం రోజుల క్రితం మహేష్ ఫోన్ చేసి తాను రక్తం ఇచ్చి 3 నెలలు గడిచిపోయింది అని, ఎవరికైనా ఓ పాజిటివ్ అవసరం ఉంటే ఫోన్ చెయ్యమని చెప్పడు. మహేష్ ఇప్పటివరకు 14 సార్లు రక్తం, 4 సార్లు ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన చిట్యాల మహేష్ (ఎం ఎం ఎం సెల్ పాయింట్) ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త లిఉదయ్ కుమార్, సాగర్ , పేషెంట్ కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.




## ప్రార్థించే పెదవుల కన్నా..
# సాయం చేసే చేతులే మిన్న

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి

### ఇన్ఫోసిస్ సంస్థ కంప్యూటర్ల బహుకరణ

### దాతలు ఇన్ఫోసిస్ సంస్థ ఉద్యోగులు రాపాక నాగరాజు స్వాతి దంపతులు

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం):**

జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ, జనగామ ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సంస్థ అధిపతుల సుధా నారాయణమూర్తి ఆశయాల మేరకు హైదరాబాద్లో పనిచేస్తున్న రాపాక నాగరాజు, స్వాతి దంపతులు కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కొరకు మూడు కంప్యూటర్ సిస్టమ్ లను బహుకరణ చేశారు. కంప్యూటర్ల దాత స్వాతి మాట్లాడుతూ నేటి కాలంలో కంప్యూటర్స్ విద్య ఎంతో అవసరం అని నేను పుట్టి పెరిగిన ఈ ప్రాంతంలో ఉన్న కళాశాల విద్యార్థులకు కంప్యూటర్స్ అందించడం చాలా సంతోషం అని భవిష్యత్తులో ఇంకా కొన్ని కంప్యూటర్స్ అందించి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, మాశెట్టి సంతోష్, రామిని జగదీష్, పడకంటి రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 23న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

### స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న

**పాలకుర్తి ,ఫిబ్రవరి 20(ప్రభాత ఉదయం)**

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈనెల 23న పాలకుర్తిలో అధికారికంగా నిర్వహించే నియోజకవర్గస్థాయి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న గిరిజనులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల విజయవంతం కోసం గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులతో కలిసి డి ఆర్ డి ఓ పి డి వసంతతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్ వెంకన్న మాట్లాడుతూ జయంతి వేడుకలకు నియోజకవర్గంలోని గిరిజన ప్రజాప్రతినిధులందరికీ సమాచారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. 3000 గిరిజనులతో జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా గిరిజన ప్రజాప్రతినిధులు అందరిని సన్మానించుకోవాలని సూచించారు. అనంతరం సేవాలాల్ ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు ఇదే ఆహ్వానంగా గిరిజనులందరూ స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తహసీల్దార్ సూత్రం సరస్వతి, పాలకుర్తి ఎంపీడీవో వర్కల వేదవతి, గిరిజన నాయకులు ధారావత్ సురేష్ నాయక్, లావుడియా భాస్కర్ నాయక్ లతోపాటు సర్పంచులు, మాజీ సర్పంచులు, నియోజకవర్గంలోని తహసిల్దార్లు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608